సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
శుక్రవారం 23, ఫిబ్రవరి 2024 పేజీలు - 8



# మంత్రిని కలిసిన జైళ్లశాఖ డిజి డా. సౌమ్యమిశ్రా

*నల్గొండ జిల్లా బ్యూరో*

నల్గొండ పట్టణంలోని మాన్యంచెలకలో ఏర్పాటు చేయతలపెట్టిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి జైళ్లశాఖ అంగీకారం తెలిపింది. ఈ రోజు సచివాలయలంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని కలిసిన రాష్ట్ర జైళ్లశాఖ డిజి డా. సౌమ్యమిశ్రా పీహెచ్‌సీ ఏర్పాటుకు కావలసిన స్థలానికి సంబంధించిన అంశాలపై మంత్రితో చర్చించారు. నల్గొండ కలెక్టర్‌తో సమావేశం ఏర్పాటు చేసి స్థలాన్ని ప్రభుత్వానికి అందజేస్తామని మంత్రికి వివరించారు. ఈ సమావేశంలో జైళ్లశాఖ డిఐజీ డా. శ్రీనివాస్ పాల్గొన్నారు.

### రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో

# ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా అమలు చేయాలి

### – అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్






*నల్గొండ జిల్లా బ్యూరో*

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా అమలు చేయాలని అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అన్నారు. గురువారం ఆయన కలెక్టరేట్ ఆవరణలో ఉద యాదిత్య భవన్లో నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించిన ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిస్టికల్ సర్వేలెన్స్, వీడియో సర్వేలెన్స్, వీడియో వ్యూయింగ్ బృందాలు, తహశీల్దార్లు, ఎంపిడిఓలకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి పై నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుకు అధికారులు కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల మార్గదర్శకాలు, నియమావళిపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై వచ్చే ఫిర్యాదులను పరిష్కరించే సమయంలో జిల్లాస్థాయి నోడల్ అధికారులను సంప్రదించాలని అన్నారు. దీనిలో భాగంగా సూచించిన యాప్‌లు, అన్‌లైన్ విధానంపై అవగాహన ఉండాలన్నారు. నియమావళిని ఉల్లంఘిస్తే తీసుకునే చర్యలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. డబ్బు, మద్యం అక్రమ పంపిణీపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) జే. శ్రీనివాస్, ఆర్డీవోలు రవి, చెన్నయ్య, దామోదర్, ఎంసిసి నోడల్ ఆఫీసర్, జడ్పీసీఈవో శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు. కార్యక్ర మంలో భాగంగా ఎన్నికల నియమావళి, విధులు, ఏర్పాట్లు తదితర విషయాలపై జిల్లా స్థాయి ట్రైనర్స్ త రాల పరమేష్, సోమయ్యలు అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కలిగించారు.

# స్వామివారు హనుమంత వాహన అలంకార సేవపై భక్తులకు దర్శనం





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం అనుబంధం ఆలయ మైన పాతగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి సన్నిధిలో వార్షిక బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. 19వ తేదీన ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు 25వ తేదీ వరకు జరగనున్నాయి. 4వ రోజు బ్రహ్మోత్సవాలో ఉదయం హనుమంత వాహన అలంకారం సేవపై భక్తులకు దర్శనమిచ్చారు నరసింహుడు. వేద మంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు. రాత్రి స్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవం నిర్వహించినారు. కార్యక్రమంలో ఈవో, అనువంశిక ధర్మకర్త, అధికారులు, సిబ్బంది, భక్తులు, పాల్గొన్నారు.

# నేడు యాదాద్రి థర్మర్ పవర్ ప్లాంట్ సందర్శించనున్న మంత్రులు

### భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలు

*నల్గొండ జిల్లా బ్యూరో*

నల్లగొండ జిల్లా దామరచర్లలోని యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌ను శుక్రవారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సందర్శించనున్నారు. ఉదయం 8 గంటలకు ప్రజాభవన్ నుంచి రోడ్డు మార్గం ద్వారా బయలుదేరి దామరచర్లకు 10:30 గంటలకు చేరుకుంటారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి లతో కలిసి యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంటును సందర్శించి అక్కడ జరుగుతున్న పురోగతి పనులను పరిశీలించిన అనంతరం అధికారులతో సమీక్ష చేస్తారు. తిరిగి మధ్యాహ్నం రోడ్డు మార్గం ద్వారా హైదరాబాద్‌కు బయలుదేరుతారు.

# ఘనంగా కాంగ్రెస్ నాయకుడి జన్మదిన వేడుకలు

తిరుమలగిరి మున్సిపాలిటీ మేజర్ న్యూస్: తిరుమలగిరి మున్సిపాలిటీ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కందుకూరి కృష్ణ జన్మదిన వేడుకలు మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ గారి సమక్షంలో జరుపుకున్నారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ తన రాజకీయ గురువు రాంరెడ్డి దామోదర్ ఆశీస్సులతో మందుల సామెల్ ఆశీస్సులతో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్, గణేష్, రాజు, పరమేష్, సన్ని, విష్ణు, బిట్టు పాల్గొన్నారు.

# ఈ నెల 28 నుంచి మార్చి 19 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు

### – స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్





*నల్గొండ జిల్లా బ్యూరో*

ఈ నెల 28 నుంచి మార్చి 19 వరకు నిర్వహించే ఇంటర్మీడియట్ పరీక్షలు, అలాగే మార్చి 18 నుండి ఏప్రిల్ 2 వరకు నిర్వహించే పదో తరగతి పరీక్షలో ఎలాంటి ఇబ్బందుకు తలెత్తకుండా పకడ్బందీగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టరర్ కార్యాలయంలో అధికారులతో పరీక్షల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాలకు సంబంధించి జిల్లాలో 50 పరీక్ష కేంద్రాల్లో 32,895 మంది జనరల్, వొకేషనల్ విద్యార్థులు, 10వ తరగతికి సంబంధించి 473 పరీక్ష కేంద్రాల్లో 19715 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ విధించాలని రెవిన్యూ అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద తాగునీటి వసతిని కల్పించాలని అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రంలో మందులతో ప్రథమ చికిత్సా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నిరు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. అన్ని రూట్లలో ఆర్టీసీ బస్సులను నడపాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద జీరాక్స్ కేంద్రాలను మూసివేయాలన్నారు. పరీక్ష కేంద్రంలోకి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ అనుమతించరాదని తెలిపారు. ఈ సమావేశానికి అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి దస్రు నాయక్, జిల్లా విద్యాధికారి భిక్షపతి, ప్రభుత్వ పరీక్షల విభాగం అసిస్టెంట్ కమీషనర్ యూసుఫ్ షరీఫ్ హాజరయ్యారు.

సూర్య



### మోడీ ప్రభుత్వం రైతాంగం పై పోలీసు యంత్రాంగం జరిపిన

# పాశావిక దాడులు ఖండించాలి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : కనీస మద్దతు ధర చట్టం కోసం ఆందోళన చేస్తున్న రైతులపై హర్యానా పోలీసుల దాడిలో శుభ కరణ్ సింగ్ అనే రైతు మరణం బీజేపీ బాధ్యత వహించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్య దర్శి దండెంపల్లి సత్తయ్య ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రైతులపై పోలీసుల దాడిని ప్రజాస్వామ్యవాదులు మేధావులు అన్ని వర్గాల ప్రజలు ముక్తకంఠంతో ఖండించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం. రైతుల సమస్యలను పరిష్కరించలేని కేంద్రంలో బిజెపి ప్రభుత్వం దాడి చేసి రైతులను చంపడం దుర్మార్గ చర్య అని అన్నారు. ఫిబ్రవరి 21న చలో ఢిల్లీ కార్యక్రమం చేపట్టిన రైతాంగం పై పంజాబ్, హర్యానా సరిహద్దు ఖీ నౌరి. వద్దా రైతాంగం పై పోలీసు యంత్రాంగం జరిపిన పాశావిక దాడులలో మరణిం చిన శుభ కరణ్ సింగ్ కుటుంబానికి సంతానం సంతాపాన్ని తెలియజేస్తున్నాము. తక్షణమే కేంద్ర ప్రభుత్వం గతంలో రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రైతంగంపై కాల్పులు జరిపి రైతులను పొట్టన పెట్టుకున్న బిజెపి ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో రైతులు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. పోలీసు కాల్పుల్లో మరణించిన శుభ కరణ్ సింగ్ కుటుంబానికి 50 లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందించి పోలీసు కాల్పుల్లో క్షతగాత్రులైన రైతు కుటుంబాలకు 20 లక్షల రూపాయల ఆర్థిక సహాయం కేంద్ర ప్రభుత్వం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులపై కాల్పులు జరిపిన పోలీసులను తక్షణమే గుర్తించి వారిని ఉద్యోగం నుండి తొలగించవలసిన బాధ్యత మోడీ ప్రభుత్వం పై ఉందని ఒక ప్రకటనలో తెలిపారు. రైతాంగానికి మద్దతుగా కార్మిక వర్గం కార్మిక కర్షక మైత్రితో కేంద్ర ప్రభుత్వం రైతులపై జరిపిన కాల్పులను నిరసిస్తూ ఫిబ్రవరి 23 బ్లాక్ డే నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలపాలని నిర్ణయించడం జరిగిందని, జిల్లా వ్యాప్తంగా కార్మికులకు నిరసనలు తెలియజేయాలని ఒక ప్రకటనలో తెలిపారు.


# తెలంగాణ ఉద్యమకారుడు గడ్డం స్వామి సేవలు మరువలేనివి

### డాక్టర్ చెరుకు సుధాకర్ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు

రామన్నపేట, మేజర్‌న్యూస్ : తెలంగాణ ఉద్యమంలో మండలంలోని లక్ష్మాపురం గ్రామానికి చెందిన గడ్డం స్వామి చేసిన సేవలు మరువలేనివని, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ చెరుకు సుధాకర్ అన్నారు. బుధవారం అనారోగ్యంతో మృతి చెందిన గడ్డం స్వామి మృత దేహాన్ని డాక్టర్ చెరుకు సుధాకర్ సందర్శించి మృత దేహంపై పుష్పగుచ్ఛం ఉంచి ఘనంగా నివాళులర్పించి స్వామి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆనంతరం ఆయన మాట్లాడారు. 2001 నుండి తెలంగాణ ఉద్యమాన్ని తన భుజాలపై ఎత్తుకొని టిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన ప్రతి పిలుపుకు లక్ష్మాపురం గ్రామం నుండి తన గొంతులో ప్రాణం ఉన్నంత వరకు ఉద్యమాన్ని ముందుండి, గడ్డం స్వామి నడిపించాడాని, రామన్నపేట మండలంలో రైలు రోకో కార్యక్రమాలు వంట వాపు కార్యక్రమాలు సడక్ బంద్ కార్యక్రమాలు తెలంగాణ బంద్ కార్యక్రమాలు జైలు బరో కార్యక్రమాలు ఎన్నోసార్లు బైండోరైనాడాని, లక్ష్మాపురం నడిబొడ్డున టెంటు వేసుకొని 40 రోజులు నిరాహార దీక్ష చేశాడాని తెలంగాణ కోసం తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాడిన ఇలాంటి తెలంగాణ ఉద్యమకారుడినికోల్పోవడం చాలా బాధాకరం పార్టీలకు అతీతంగా గడ్డం స్వామి కుటుంబాన్ని ఆదుకోవాలని, డాక్టర్ చెరుకు సుధాకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా నాయకులు ఎస్ కే చాంద్, మండల నాయకులు నోముల శంకర్, మారోజు అనంత చారి, తదితరులు పాల్గొన్నారు.



# 70వేల రూపాయలతో హైమాస్ట్ లైట్లు బహుకరణ



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలం లోని బోగారం గ్రామం వివేకానంద విగ్రహం సెంటర్ వద్ద గత కొన్ని సంవత్సరాలుగా వెలుగులు లేకుండా హైమాస్ట్ లైట్లు వృధాగా పడిఉండటంతో ప్రజల ఇబ్బందులు చూడలేక బోగారం గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త కాంగ్రెస్ నాయకులు కూనూరు సాయి కుమార్ గౌడ్ ముందుకు వచ్చి 70 వేల రూపాయలు వెచించి నాలుగు హైమాస్ట్ లైట్లను బహు కరించి. ఈ లైట్లను తానే స్వయంగా కొనుగోలు చేసి బుదవారం సాయంత్రం కూనూరు సాయి కూమార్ గౌడ్ స్విచ్ ఆన్ చేసి లైట్లు వెలిగించి ప్రారంభించారు. ప్రజల ఇబ్బందులు చూసి గ్రామానికి సహాయ సహకారాలు అందజేసిన సాయి కుమార్ గౌడ్‌కు గ్రామస్తులు, యువకులు, ప్రశంసంచి, ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూనూరు రాజు, కూనూరు నరేష్ గౌడ్, గోగు మధు యాదవ్, జెల్ల శ్రీనివాస్, మేడి ఆంజనేయులు, బైకాని మల్లేష్, ఎస్.కే.మోహిన్, కడారి లక్ష్మణ్, శానగొండ గోపాల చారి, మేడి లింగస్వామి, నేరేటి మల్లేష్, రాపోలు, రాపోలు సాంబయ్య, మేడి గంగయ్య, గోగు సత్తయ్య, దూదిమెట్ల బుచ్చయ్య, గోగు ముత్యాలు, మేడి కృష్ణ, చెరుకు శంకరయ్య, బద్దుల శంకరయ్య, కట్టా దశరథ రెడ్డి, గుర్రం ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ కనబరిచిన పెదనెమిల విద్యార్థులు



నూతనకల్, మేజర్‌న్యూస్ : నేషనల్ సైన్స్ డే సందర్భంగా గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ నందు ఉత్తమ ప్రతిభ కనపరిచి కన్సోలేషన్ బహుమతిని పొందిన మండల పరిధిలోని పెదనెమిల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థి జి.గణేష్, 8వ తరగతి విద్యార్థిని జి.జాహ్నవిలను మండల విద్యాధికారి రాములు నాయక్ అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ఇలాంటి ప్రతిభా పోటీలకు ప్రతి ఒక్క ఉపాధ్యాయులు కృషి చేస్తూ విద్యార్థులు పాల్గొనేలా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.శివయ్య,సైన్స్ ఉపాధ్యాయులు కే.హరికృష్ణ, ఉమారాణి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తిరుమలగిరిలో అధికారులతో సమీక్ష సమావేశం

తిరుమలగిరి మున్సిపాలిటీ, మేజర్‌న్యూస్ : తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో తుంగతుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మందుల సామెల్ నివాసంలో గురువారం పలు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే



మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# టీఎమ్మార్పీఎస్ జిల్లా సదస్సు కర పత్రాల ఆవిష్కరణ



నడిగూడేం, మేజర్‌న్యూస్ : సూర్యాపేట జిల్లా కేంద్రం లో ఈనెల 27 జరిగే తెలంగాణ రాష్ట్ర ఎమ్మార్పీఎస్ సదస్సును విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర నాయకులు బాణాల అబ్రహం పిలుపు నిచ్చారు.గురువారం మండల కేంద్రం లో సదస్సు కర పత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు.టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న,వర్కింగ్ ప్రెసిడెంట్ చింతబాబు మాదిగ నాయకత్వం లొ వర్గీకరణ సాధించే వరకు ఉద్యమాన్ని ఉదృత ం చేస్తామన్నారు.ఈకార్యక్రమం లో మండల కమిటీ అధ్యక్షులు బండారు గుర్వయ్య మాదిగ,నాగెల్లి నాగరాజు మాదిగ,వడకొప్పుల కళింగరావు,వీరమల్లు కందుకూరి మాదిగ,గోపాల దాసు సందీప్ మాదిగ,బండారు శ్రీను మాదిగ,బండారు వెంకటేశ్వర్లు మాదిగ,బండారు నాగరాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

### గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో

# రామాలయం చైర్మన్ బొబ్బిళ్ల మురళికి ఘనంగా సన్మానం



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ ః చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం నూతన అధ్యక్షులుగా ఎన్నికైన బొబ్బిళ్ల మురళిని, ధర్మకర్తలు కాంశెట్టి చంద్రశేఖర్ గుప్తా, గుర్రం వెంకటేశం, పాలోజు శ్రీలత శ్రీనివాస్‌ను గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ ఆధ్వర్యంలో సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రినిటి విద్యాలయాల చైర్మన్ కేవీబి కృష్ణారావు, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చౌటుప్పల్ మండల అధ్యక్ష కార్యదర్శులు వెన్‌రెడ్డి, ఉజ్జిని మంజుల తదితరులు పాల్గొన్నారు.

# చిలుకూరు మండల కేంద్రంలో ఆకస్మిక తనిఖీలు

చిలుకూర్ మేజర్ న్యూస్ః జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తహశీల్దార్ ధృవకుమార్, ఆర్‌ఐ సతీ రామచంద్రరావుతో కలిసి చిలుకూరు మండల కేంద్రంలోని 10వ తరగతి పరీక్ష నిర్వహిస్తున్నటువంటి జిల్లా పరిషత్ హైస్కూల్‌ని తనిఖీ చేసారు. దీంతో పాటు మండల కేంద్రంలోని 10వ నెంబర్ గల రేషన్‌షాప్, నాలుగవ నెంబర్‌గల అంగన్‌వాడి కేంద్రాన్ని, జైజనగర్ కాలనీలోని బెడం బావిని మండల ప్రత్యేక అధికారి రూపేందర్ సింగ్, ఎంపీడీవో రిబాబుతో కలిసి తనిఖీ చేశారు. బాలల ప్రతిభా పాటవాలను పరీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు. వారి వెంట పంచాయతీ కార్యదర్శి షరీఫుద్దీన్, బిల్ కలెక్టర్ ధర్మయ్య పాల్గొన్నారు.

# విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు పంపిణీ



నూతనకల్, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చల్లా తేజ ఆర్థిక సహాయంతో విద్యార్థులకు ప్యాడ్లు పెన్నులు పంపిణీ చేయడం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు తోనుకునూరి సైదులు గౌడ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని వెంకేపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌తో పాటు పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న పేద విద్యార్థులకు యువజన కాంగ్రెస్ చేస్తున్న సహాయాన్ని స్ఫూర్తిగా తీసుకొని పేద విద్యార్థులను అన్ని విధాలుగా ఆదు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్, కుంట్ల చంద్రారెడ్డి, సుధీర్ రెడ్డి,పేర్ల గంగరాజు, సూరయ్య, పరశురాములు, డి.విజయ్, జగదీష్, దిలీప్, లవన్, దయాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎస్ఐని సన్మానించిన అలుగునూరు నాయకులు



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల నూతన ఎస్ఐగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన జూకూరు సైదులును మండల పరిధిలోని అలుగునూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సన్మానించారు. అనంతరం అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కోశాధికారి బంటు బద్రి, మూడు మోహన్ నాయక్, భీమ్లా నాయక్, గోరంట్ల శీను తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్ష కేంద్రాలలో వసతుల పరిశీలన

నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో పదవ తరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు ఏర్పాటు చేసే పరీక్షా కేంద్రాలను గురువారం మండల తహాసిల్దార్ శ్రీనివాసరావు, మండల విద్యాధికారి రాములు నాయక్‌లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు ఆయా కేంద్రాలలో నీటి వసతులను, విద్యుత్ వసతిని, తరగతి గదులలో విద్యార్థులు కూర్చునే బెంచీలను,కనీస సౌకర్యాలను పరిశీలించారు. పరీక్ష కేంద్రాలలో పరీక్ష రాసే విద్యార్థులకు అన్ని వసతులు కలిగి ఉండేలా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ప్రసాద్, వెంకట్ రెడ్డి, ఆయా పాఠశాలల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.



# అక్రమంగా ఇసుక ట్రాక్టర్ పై కేసు నమోదు

## ఎస్ఐ రామ్మూర్తి



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : ఇసుకను అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను పక్క సమాచారం మేరకు గురువారం ఉదయం మల్లెపల్లి పట్టణంలో దేవరకొండ రోడ్డులో తాసిల్దార్ కార్యాలయం ఎదురుగా పట్టుకొని కేసు నమోదు చేసినట్లు కొండమల్లేపల్లి సబ్ ఇన్స్‌పెక్టర్ రామ్మూర్తి తెలిపారు. మైనింగ్ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ రవాణా చేసినట్లయితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని అన్నారు. ఇసుక అక్రమ రవాణా చేసే ట్రాక్టర్ యజమానులు ఇకపై అక్రమ రవాణా చేయొద్దని, చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని తీవ్రంగా హెచ్చరిస్తున్నామని, ఎవరైనా నిబంధనకు లోబడి రవాణా జరపాలని సూచించారు.

# మోత్కూర్ అభివృద్ధి పట్ల చిత్తశుద్ధిగా వ్యవహరిస్తా

## - ఎమ్మెల్యే మందుల సామెల్



మోత్కూర్ మేజర్ న్యూస్‌: తను చదువుకున్న సొంత గడ్డ అయిన మోత్కూర్ అభివృద్ధి పట్ల చిత్తశుద్ధిగా వ్యవహ రించనున్నట్లు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ తెలిపారు. గురువారం మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలో డిఎంఎఫ్‌టి ద్వారా మంజూరైన 45 లక్షల రూపాయల వ్యయంతో విద్యుత్ స్తంభాల షిఫ్టింగ్ పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేసినట్లయితే బొందల గడ్డగా మారే పరిస్థితి ఉందన్నారు. డివైడర్ నిర్మాణం అస్తవ్యస్తంగా ఉందని అన్నారు. 20 రోజుల్లోగా విద్యుత్ స్తంభాలను షిఫ్టింగ్ చేసినట్లయితే వెంటనే కల్వర్టులను ప్రారంభించనున్నట్లు, మార్చి చివరి వరకు రోడ్డు పనులను మొదలు పెట్టనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, మున్సిపల్ కమీషనర్ సి శ్రీకాంత్, ఆర్ అండ్ బి ఎలక్ట్రికల్ డిఈ హనుమాన్, ఏఈ ఇ. శృతి, కాంగ్రెస్ నాయకులు పైళ్ల సోమిరెడ్డి, అవిశెట్టి అవిలుమల్లు, రామచంద్రు, యాదగిరి రెడ్డి, జి నర్సింహ్మా, వెంకన్న, నగేష్, రమేష్, సురేష్, కౌన్సిలర్లు, అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించిన జిల్లా అధికారిని



మోత్కూర్ మేజర్ న్యూస్‌: మోత్కూర్ ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలో గల ఇందిరా నగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రాన్ని జిల్లా మహిళా శిశు వయోవృద్ధులు, వికలాంగుల సంక్షేమ శాఖ అధికారిని కృష్ణవేణి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక అంగన్‌వాడి కేంద్రంలో బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న సేవలతోపాటు, చిన్నారుల ఆరోగ్య ఎదుగుదలకు సంబంధించిన వివారాలను సిడిపిఓ జోత్స్న అడిగితెలుసుకున్నారు. అనంతరం రికార్డులను పరిశీలించి సిబ్బంది పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేస్తూ పలు సూచనలు చేశారు. అనంతంరం కొండగడప వద్ద ఇటుక బట్టిలలో పనిచేస్తున్న వారికి పిల్లల పెంపకం, వ్యక్తిగత పరిశుభ్రత, పౌష్టిక ఆహారం, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడిపిఓ జ్యోత్స్న, సూపర్‌వైజర్ మంగమ్మ, చైల్డ్ ప్రోటెక్షన్ అధికారి కాపర్తి కవిత తదితరులు పాల్గొన్నారు.

# కరెంటు సరఫరా విషయంలో అలసత్వం వహించవద్దు



మోత్కూర్, మేజర్‌న్యూస్ ః విద్యుత్ సరఫరా విషయంలో అలసత్వం వహిస్తే సిబ్బందిపై కఠిన చర్యలు ఉంటాయని విద్యుత్‌శాఖ ఈడి మల్లిఖార్జున్ అన్నారు. గురువారం ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి బట్టి విక్రమార్క ఆదేశాల మేరకు మోత్కూర్ సబ్ డివిజన్ పరిధిలో గల నాలుగు మండలాల ఏఈలు, ఓఎం సంబంధిత సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఈ మాట్లాడుతూ విద్యుత్ సరఫరాలో అంతరాయ లేకుండా చూడాలని, అంతరాయం ఏర్పడినట్లయితే త్వరగా పునరుద్దరించాలని సూచించారు. ఈ సమావేశంలో విద్యుత్ ఏడిఈ బాలు, మోత్కూర్, ఆత్మకూర్(ఎం), గుండాల, అడ్డగూడురు మండలాల ఏఈలు హుస్సేన్, ప్రభాకర్ రెడ్డి, శశిధర్, ఉమ తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం అండ్ వివి ప్యాట్‌లపై అవగాహన

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : ఫ్రెండ్స్ యూత్ క్లబ్ పైక నిడమనూరు ఆధ్వర్యంలో నెహ్రూ యువ కేంద్రం నల్లగొండ వారి సౌజన్యంతో స్థానిక శ్రీనాథపురంలోని శ్రీకృష్ణ బీపీఈడి కాలేజీలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు రుద్రాక్షి నరసింహ రాష్ట్ర నాయకులు షేక్ యాదుల పాల్గొని రాష్ట్ర అధ్యక్షులు రుద్రాక్ష నరసింహ మాట్లాడుతూ ఓటరు హెల్ప్ లైన్ మొబైల్ యాప్ ద్వారా అన్ని సేవలు సమాచారం పొందవచ్చు ఓటు నమోదు మార్పులు చేర్పులు ఓటు బదిలీ సేవలతో పాటు ఫిర్యాదు కూడా చేయవచ్చు ఓటు అవగాహన వివరాలు ఎన్నికల సంఘం సందేశాలు ఈ మొబైల్ యాప్ ద్వారా పొందవచ్చు. మనము బూతులోనికి ప్రవేశించగానే పోలింగ్ కంపార్ట్‌మెంట్‌లోకి వెళ్లేసరికి ప్రిసైడింగ్ ఆఫీసర్ మన బ్యాలెట్ ను సిద్ధంగా ఉంచుతారు. ఓటు వేయడం ఎలా అంటే బ్యాలెట్ యూనిట్ పైన మీకు నచ్చిన అభ్యర్థి పేరు గుర్తుకు ఎదురుగా ఉన్న నీలిరంగు బటన్ను గట్టిగా నొక్కండి. బటన్ నొక్కగానే లైట్ వెలుగుతుంది మీరు ఎంచుకున్న అభ్యర్థి పేరు గుర్తుకు ఎదురుగా ఎర్రలైట్ వెలుగుతుంది. మనము వేసిన ఓటును ప్రింటును చూసుకోవడానికి మీరు ఎన్నుకున్న అభ్యర్థి సీరియల్ నెంబర్ పేరు గుర్తుతో ఒక బ్యాలెట్ స్లిప్‌ను ప్రింట్ చేసి చూపిస్తుంది. ఈ యొక్క బ్యాలెట్ స్లిప్ ఏడు సెకండ్ల పాటు కనిపించి ఆ తర్వాత కట్ అయి ప్రింటర్ యొక్క డ్రాప్ బాక్స్ లో పడుతుంది. ఆ వెంటనే బీప్ అని శబ్దం వినిపిస్తుంది అప్పుడు మన ఓటు సక్రమంగా వేసినట్లుగా గుర్తుంచుకోవాలి. ప్రింట్ అవుట్ కాగితాన్ని మన చేతికి ఇవ్వరు కనుక ప్రింట్‌ను గ్లాస్ ద్వారా మాత్రమే చూడవచ్చు. ఒకవేళ మనకు బ్యాలెట్ స్లిప్ కనకపడకపోయినా బీట్ శబ్దం గట్టిగా వినపడకపోయినా రీసైడింగ్ ఆఫీసర్ని సంప్రదించవచ్చును. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు యువతీ యువకులు ఓటుకు అప్లై చేయాలి. ఈ యొక్క కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ క్లబ్ అధ్యక్షుడు గొల్లపల్లి అఖిల్ ఉపాధ్యక్షుడు శ్యామ్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు యువతి యువకులు అన్వేష్ హనుమంతు హరీష్ వేణుమాధవ్ ఉషారాణి వనిత రజిత మరియు ఫ్రెండ్స్ యూత్ క్లబ్ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి అనుగ్రహం పొందాలి

## – ఘనంగా రేణుకా ఎల్లమ్మ తల్లి ఆలయ తొలి వార్షికోత్సవం

## – మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో తొలి వార్షికోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దేవరకొండ మాజీ శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రామావత్ రవీంద్ర కుమార్ పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆ రేణుక ఎల్లమ్మ తల్లి అనుగ్రహం ప్రతి ఒక్కరు పొందాలని కోరినారు. ఆలయంలో పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రత్యేక ఆశీర్వాదాలు అందించారు. ఆలయాన్ని మరికొందరు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, ప్రముఖులు సైతం వేర్వేరుగా సందర్శించారు. ప్రత్యేక పూజలు పాల్గొని అమ్మ వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్‌ను ఆలయ వ్యవస్థాపకులు సాల్వాది ధనిష్ఠ–సుశీల దంపతులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు కుంభం శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు రమావత్ తూలిసిరం, రమావత్ దిప్ల, నేనావత్ భద్రు, రమేష్, బొడ్డుపల్లి కృష్ణ, జోహర్లాల్, ఆలయ వ్యవస్థాపకులు సాల్వాది ధనిష్ఠ –సుశీలతో పాటు వివిధ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని గెలిపించాలి

## కామారెడ్డి ఎమ్మెల్యే కటేపల్లి వెంకటరమణ రెడ్డి



రామన్నపేట, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బిజెపికి ఓట్లు వేసి గెలిపించాలని, బిజెపి కామారెడ్డి ఎమ్మెల్యే కటేపల్లి వెంకటరమణ రెడ్డి అన్నారు.గురువారం మండల కేంద్రంలో జరిగిన బిజెపి సంకల్ప యాత్ర కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు, దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ దేశ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నారని, పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని, కటేపల్లి వెంకటరమణ రెడ్డి అన్నారు. ప్రజలు బిజెపి ఆధ్వర్యంలో చేపట్టిన సంకల్ప యాత్రను విజయవంతం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, ప్రేమేందర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి, భువనగిరి మాజీ ఎంపీ విశ్వకర్మ యోజన రాష్ట్ర కన్వీనర్ బూర నర్సయ్య గౌడ్, రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు గీతారెడ్డి, రాష్ట్ర నాయకులు భరత్ గౌడ్, బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, బిజెపి నల్లగొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, బిజెపి పార్లమెంటు ఇంచార్జీ బందారపు లింగస్వామి, బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కన్నెకంటి వెంకటేశ్వరా చారి, అసెంబ్లీ కన్వీనర్ మైళ్ళ నరసింహ, కో కన్వీనర్ మదూరి ప్రభాకర్ రావు, బిజెపి మండల అధ్యక్షులు తాటిపాముల శివ కృష్ణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో ఈనెల 28న విజయ సంకల్ప యాత్ర

## యాత్ర ప్రముఖ్ కేతావత్ లాలూనాయక్



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : కేంద్ర బీజేపీ పార్టీ తలపెట్టిన విజయ సంకల్ప యాత్ర ఈనెల 28వ తేదీన దేవరకొండ నియోజక వర్గంలోకి ప్రవేశిస్తుంది అని యాత్ర ప్రముఖ్ కేతావత్ లాలూ నాయక్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సంకల్ప యాత్రకు బిజెపి శ్రేణులు ఘన స్వాగతం పలకాలని పార్టీ శ్రేణులకు సూచించారు. బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించబోయె సంకల్ప యాత్రలో పార్టీ శ్రేణులు చేయ వలసిన కార్యక్రమాలపై కార్యకర్తలకు దిశ నిర్దేశం చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మాజీ జిల్లా ప్రధాన అధ్యక్షులు పోతేపాక సాంబయ్య, మాజీ పార్లమెంటు కన్వీనర్ నక్క వెంకటేష్ యాదవ్, కొండమల్లెపల్లి ఎంపీటీసీ చెనగోని శివగౌడ్, పి.ఏ.పల్లి మండల నాయకులు, కొండమల్లెపల్లి మండల నాయకులు, దేవరకొండ మండల నాయకులు పాల్గొనడం జరిగిందిఅని సూచించారు.

# ఆగ్రోఫెడ్ కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## ఎమ్మెల్యే మందుల సామేల్



నూతనకల్, మేజర్‌న్యూస్ : ఆగ్రోఫెడ్ కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆగ్రో ఫెడ్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. రైతులకు అతి తక్కువ ధరలకు ఎరువులను, మందులను అందజేసే ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకొని తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలను గడించాలని సూచించారు. అనంతరం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు జైనాబి ఇటీవల మృతి చెందగా వారి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, ఎంపీటీసీ పన్నాల రమా మల్లారెడ్డి, కంపెనీ సీఈవో రమేష్, చంద్రశేఖర్, చిత్తలూరి నారాయణ గౌడ్, సైదులు గౌడ్, దామోదర్ నాయక్, మోహన్ రావు, రామచందర్, ఏవో మురళి బాబు, ఆర్టికల్చర్ అధికారి స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాసిరెడ్డి సోమిరెడ్డి ప్రథమ వర్ధంతి

తిరుమలగిరిరూరల్ మేజర్ న్యూస్ః రైతులు, కార్మికుల సమస్యలపై మండల కార్యదర్శిగా వాసిరెడ్డి సోమిరెడ్డి చేసిన పోరాట సేవలు చిరస్మరణీయమని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. నేడు తొండ గ్రామంలో సీపీఐ నాయకులు వాసిరెడ్డి సోమిరెడ్డి ప్రథమ వర్ధంతి సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు యల్లెంల యాదగిరి అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వాసిరెడ్డి సోమిరెడ్డి రైతుల సమస్యల మీద, కార్మికుల సమస్యల మీద అనునిత్యం పోరాటాన్ని



కొనసాగించాడని గుర్తుచేశారు. రైతు సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు, మాజీ జెడ్పిటిసి మురగండ్ల లక్ష్మయ్య, ఏఐటియుసి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ జి రాజ్‌రామ్‌లు మాట్లాడారు. ఈ సమావేశంలో సిపిఐ నాయకులు అశోక్, సైదులు, వెంకన్న, పున్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే



తిరుమలగిరి మున్సిపాలిటీ మేజర్ న్యూస్ః తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ నాయకుడు చిరబోయిన నరేష్ ఇటీవల మృతిచెందగా తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అతని చిత్రపటానికి పూలమాలవేసి వారి కుటుంబాన్ని పరమార్శించి 10,000 రూపాయలు ఆర్థిక సాయం అందచేసినాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రతి వ్యక్తికి అందుబాటులో నేను ఉంటాను. పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్, మండల పార్టీ అధ్యక్షుడు ఎల్సోజు నరేష్, కౌన్సిలర్ బత్తుల శ్రీనివాస్, సుంకరి జనార్ధన్, వేల్పుల కిరణ్ కడెం మల్లయ్య ఉన్నారు.

# కుటుంబ సభ్యులను పరమార్శించిన మాజీ ఎమ్మెల్యేలు



గుండాల మేజర్ న్యూస్ః గుండల మండలం వెల్మజాల గ్రామానికి చెందిన ఎంపిటిసి సంగి అలివేలు భర్త వెంకటాద్రి గుండెపోటుతో మృతిచెందారు. వీరికి ఒక కుమారుడు, కూతురు ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న ఆలేరు మాజీ ఎమ్మెల్యేలు, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, బూడిద భిక్షమయ్యగౌడ్‌లు వెల్మజాల గ్రామంలో వెంకటాద్రి కుటుంబ సభ్యులను పరమార్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి కుటుంబ సభ్యులను ఓదార్చారు. వీరితోపాటు మండల వైస్ ఎంపిపి మహేశ్వరం మహేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఎండి ఖలీల్ మాజీ జెడ్పిటిసి రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ సంఘీ వేణుగోపాల్, సర్పంచ్ సంఘ బాలకృష్ణ పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం



నల్లగొండ టౌన్, మేజర్‌న్యూస్ : అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని నాగార్జున ప్రభుత్వ కళాశాల తెలుగు శాఖ ఆధ్వర్యంలో సాహిత్య కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కవి, గాయకుడు అద్దంకి లక్ష్మయ్య మాట్లాడుతూ వారి వారి మాతృభాషలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని, భాష అభివృద్ధి కోసం పాటుపడాలని అన్నారు. అంతే కాకుండా ప్రతి విద్యార్థి భాషపట్ల అభిమానం కలిగి ఉన్నప్పుడే వారు అన్ని విషయాలలో రాణించడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ సముద్రాల ఉపేందర్ మాట్లాడుతూ ప్రపంచంలో అనేక భాషలు ఉన్నాయని, ఎవరి భాష వారికి ఇష్టమైనదని,తెలుగు భాష మనకు ఎంత మధురమైనదో ఇతరుల మాతృభాషలు కూడా వారికి అంతే మధురమైనవని కావున ప్రతి ఒక్కరు మాతృభాషలను గౌరవించాలని అన్నారు. మాతృభాషలో ప్రావీణ్యం పొందితే ఇతర భాషల్లో కూడా రాణించడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సయ్యద్ మునీర్, తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య, అధ్యాపకులు ఎన్.లవేందర్ రెడ్డి, జి.గోవర్ధనగిరి, డాక్టర్ టి.సైదులు, ఎస్.ప్రభాకర్, బి.రమ్య, డి.అంజయ్య, గ్రంథపాలకులు డాక్టర్ ఆనందం దుర్గాప్రసాద్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# చిన్న మేడారం సమ్మక్క సారలమ్మను దర్శించుకున్న ప్రభుత్వ విప్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : కుర్రారం సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య రాజపేట మండలం కుర్రారం గ్రామంలో గురువారం చిన్న మేడారం సమ్మక్క సారలమ్మల జాతరలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. వీరితోపాటు మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు, యాదాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ ప్రజలు, ఆలేరు నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. వీరి వెంట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# సేవాలాల్ జయంతి ప్రచార రథాన్ని ప్రారంభిస్తున్న ఆంగోతు భగవాన్ నాయక్

తిరుమలగిరి సాగర్ మేజర్ న్యూస్ః ఈ నెల 25న సాగర్ హిల్‌కాలనీలో శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి జయప్రద ం కొరుకు ప్రచాల రథన్నా రంగుండ్ల గ్రామంలో ప్రారంభిస్తున్న ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు భగవాన్ నాయక్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో సంచార జాతులుగా ఉన్న గిరిజన జాతులను సంవత్సరాల తరబడి వారి జీవితంలో చైతన్యం నింపి స్థిర నివాసాలు, వ్యవసాయ పని పద్దతులు పశు సంపద, పోషణ, జంతు బలి నిషేదం అనేక చైతన్య కార్యక్రమాలు నిర్వహించడంలో సేవాలాల్ కృషి ఎనలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కొర్రా శంకర్ నాయక్, గిరిజన ప్రజా సమైక్య జిల్లా అధ్యక్షులు రమావత్ సర్దార్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు రమావత్ నరేష్ నాయక్, మాజీ ఎంపీటీసీ జటావత్ తులసి నాయక్, రంగుండ్ల మాజీ సర్పంచ్ కోటి నాయక్, రవి నాయక్, భగవాన్ నాయక్, యువసేన అధ్యక్షులు రమావత్ సర్ధార్ నాయక్ తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ విప్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న స్పీకర్

## ప్రభుత్వ విప్‌గా బాధ్యతలు స్వీకరించిన బీర్ల అయిలయ్య



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ విప్‌గా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అసెంబ్లీలో ఆయనకు కేటాయించిన ప్రత్యేక ఛాంబర్‌లోకి అడుగుపెట్టారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు హాజరై విప్ బీర్లకు శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి గుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం, సర్పంచ్ బీర్ల శంకర్, నాయకులు ఈరసరపు యాదగిరి గౌడ్, గుండ్లపల్లి భరత్ గౌడ్, దుంబాల వెంకట్ రెడ్డి, గడ్డమీది మాధవులు గౌడ్, శిఖ ఉపేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్లో ప్రవేశాలకు దరఖాస్తు గడువు పొడగింపు



తిరుమలగిరి మున్సిపాలిటీ మేజర్ న్యూస్ః తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని అనంతారం మోడల్ స్కూల్‌లో ప్రవేశాలకు దరఖాస్తు గడువు మార్చి 2 వరకు పొడగించారని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వేముల బాలరాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తరగతిలో 100 సీట్లకు , 7వ తరగతి నుండి 10వ తరగతి వరకు మిగిలిన సీట్లకు ప్రవేశాల కొరకు అర్హత కలిగిన విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

# అమరజీవి కామ్రేడ్ కందాల రంగారెడ్డి 39వ వర్ధంతి

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ ః సిపిఎం చౌటుప్పల్ మండల, మున్సిపాలిటీ కమిటీల ఆధ్వర్యంలో చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో చౌటుప్పల్ మండలం పంతంగి, రెడ్డి బావి గ్రామాలలో అమరజీవి కామ్రేడ్ కందాల



రంగారెడ్డి 39వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. పార్టీ శ్రేణులు కందాల రంగారెడ్డి స్తూపానికి పుష్పగుచ్ఛాలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు బురుగు కృష్ణారెడ్డి మాట్లాడుతూ గత 39 సంవత్సరాల క్రితం కందాల రంగారెడ్డిని కాంగ్రెస్ గుండాలు హతమార్చారిన ఎక్కడ కూడా పార్టీ శ్రేణులు బెదరకుండా రంగారెడ్డి వారసత్వంతో నిత్య ప్రజలతో మమేకమై ప్రజా సమస్యల పట్ల నిక్కచ్చిగా సిపిఎంపార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తూనే ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల మున్సిపాలిటి కార్యదర్శులు గంగాదేవి సైదులు, బండారు నరసింహ, నాయకులు చిరక సంజీవరెడ్డి, రాగిరి కృష్ణయ్య, బొజ్జ బాలయ్య, తడక మోహన్, గోశిక స్వామి, పల్లె మధుకృష్ణ, ఆదిమూలం నందీశ్వర్, బత్తుల దాసు, కొండే శ్రీశైలం, బోయ యాదయ్య, ఉష్కాగుల శ్రీను, భీమిడి ప్రభాకర్ రెడ్డి, కందాల రవీందర్‌రెడ్డి, చిరిక అలివేలు, ముత్తమ్మ, రత్నం శ్రీకాంత్, ఎస్కె మదర్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మీ, షాదీముభారక్ చెక్కులను పంపిణీ చేసిన మున్సిపల్ చైర్మన్



చౌటుప్పల్ మేజర్ న్యూసః చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో చౌటుప్పల్ పురపాలక పరిధిలోని 22 మంది లబ్దిదారులకు మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, కళ్యాణలక్ష్మీ మరియు షాది ముభారక్ చెక్కులను తన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మార్వో హరికృష్ణ, మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వర్ నాయక్, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు బాబా షరీఫ్, కోరగొని లింగస్వామి, బండమీది మల్లేష్, కొయ్యడ సైదులు, గోపగోని లక్ష్మణ్, కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఉబ్బు వెంకటయ్య, బీఆర్‌ఎస్ నాయకులు బొడిగె బాలకృష్ణ, సిపిఎం నాయకులు దండా అరుణ్ కుమార్, శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ల మురళి, గౌడ సంఘం ఉపాధ్యక్షులు చెవ్వగోని వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉపాధ్యాయులు అయిన వేళ



గుండాల, మేజర్‌న్యూస్ ః గుండాల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా ఒక్కరోజు కార్యక్రమాన్ని స్వపరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయునిగా, కలెక్టర్‌గా, జిల్లా విద్యాధికారిగా మండల విద్యాధికారిగా, మినిస్టర్ ఎస్ఎంసీ చైర్మన్ ఎమ్మెల్యే సిఆర్పితో పాటు గ్రామ సర్పంచ్‌గా వివిధ ప్రభుత్వ అధికారులుగా, ప్రజాప్రతినిధులుగా ఒక్కరోజు పాత్రను పోషించారు. ఈ క్రమంలో ఉపాధ్యాయులు ప్రేక్షకపాత్ర పోషించగా విద్యార్థులు అధికారులు, ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధుల వలె పాత్రలో లీనమైపోయారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, ఉపాధ్యాయులు రవి, వి. మణికంఠ, గంగోత్రి, అయేషా, నవదీప్, నందు, బషీర్, సంజయ్, మణిశర్మ, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# మా కెప్టెన్‌లే మా బలం

- చంపాపేట్‌లో ఘనంగా రాపిడ్ క్యాబ్ మహోత్సవం
- కష్టమర్ల సంక్షేమమే రాపిడో క్యాబ్ లక్ష్యం
- కెప్టెన్ల ఆదాయం పెంచడానికి జీరో కమిషన్‌ను ప్రోత్సహిస్తున్నాం
- హైదరాబాద్ సిటీలో రాపిడో సేవలు నెంబర్ 1
- సహా వ్యవస్థాపకులు పవన్ గుంటుపల్లి




కర్మన్ ఘాట్ మేజర్ న్యూస్ : హైదరాబాద్లో తమ 1500 కు పైగా అంకితమైన క్యాబ్ కెప్టెన్లను సత్కరిస్తూ క్యాబ్ మహోత్సవంను చంపాపేట్ లోని మినర్వా గార్డెన్లో గురువారం నిర్వహించిన రాపిడో.హైదరాబాద్లోని 1500+ కంటే ఎక్కువ మంది కెప్టెన్లు రాపిడో నిర్వహించిన క్యాబ్ మహోత్సవంలో పాల్గొని నిర్వాహకుల ప్రశంసలను అందుకున్నారు . రాపిడో యొక్క సహ వ్యవస్థాపకుడు శ్రీ పవన్ గుంటుపల్లి, రాపిడో పరంగా తమ లక్ష్యం సాధించడంలో మరియు నగర ప్రయాణాన్ని సులభతరం చేయడంలో కెప్టెన్స్ అందించిన అమూల్యమైన కృతజ్ఞతకు వారిని ప్రోత్సహించి, రివార్డ్ లను అందజేశారు. రాపిడో సహ వ్యవస్థాపకుడు పవన్ గుంటుపల్లి మాట్లాడుతూ మా కెప్టెన్ల పట్ల మా అపారమైన కృతజ్ఞతకు ఒక చిన్న చిహ్నం క్యాబ్ మహోత్సవం. వారి అవిశ్రాంతమైన కృషి మా సేవకు వెన్నెముకగా నిలవటం మాత్రమే కాదు , పట్టణ ప్రయాణాన్ని నమ్మదగినదిగా చేస్తుంది. మా విలువైన కస్టమర్ల కోసం హైదరాబాద్లోని ప్రతి మూలను సౌకర్యవంతంగా కనెక్ట్ చేస్తుంది. ఉదయాన్నే తమ రోజును ప్రారంభించే మా కెప్టెన్లు, ప్రయాణికులు తమ తమ గమ్యస్థానాలకు సమయానికి చేరుకోవడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. రద్దీగా ఉండే హైదరాబాద్ రోడ్ల గుండా, ముఖ్యంగా రద్దీ సమయాల్లో ప్రయాణం చేయడానికి ఓర్పు మరియు అప్రమత్తత అవసరం. వారు రోజూ ఎన్నో సవాళ్లు ఎదుర్కొంటున్నప్పటికీ, సురక్షితమైన మరియు విశ్వసనీయమైన రవాణాను నిర్ధారించడంలో వారి అవిశ్రాంత ప్రయత్నాలకు మేము కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము అని అన్నారు. 2023లో తమ కార్యక్రమాలు ప్రారంభించినప్పటి నుండి, రాపిడో హైదరాబాద్ నుండి 50,000 మంది క్యాబ్ కెప్టెన్లను తమ -ఆధారిత ప్లాట్ఫారమ్లో చేర్చుకుంది. మే 2023 మరియు ఫిబ్రవరి 2024 మధ్య కాలంలో వారు ఆకట్టుకునే రీతిలో 4 లక్షల+ రైడ్లను లాగ్ చేసారు హైదరాబాద్, ఫిబ్రవరి 22, 2024భారతదేశంలోని ప్రముఖ రైడ్-హెయిలింగ్ ప్లాట్ఫారమ్ అయిన రాపిడో, నగర ప్రయాణాన్ని మరింత సులభంగా మరియు సౌకర్యవంతంగా చేస్తోన్న కెప్టెన్లను గౌరవించడం కోసం హైదరాబాద్లో అత్యద్భుతమైన రీతిలో క్యాబ్ మహోత్సవంని నిర్వహించింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని, వాషింగ్ మెషీన్లు, టెలివిజన్లు మరియు కెమెరాల వంటి ప్రశంసా పూర్వక బహుమతులను స్వీకరించడానికి 1500 మందికి పైగా కెప్టెన్లు హాజరయ్యారు. మే 2023లో హైదరాబాద్లో క్యాబ్ వ్యాపారంలోకి రాపిడో ప్రవేశించింది . ఒక సంవత్సరం లోపుగానే , 50,000 కంటే ఎక్కువ క్యాబ్ కెప్టెన్లను తమ ప్లాట్ఫార్మ్ పై నమోదు చేసింది. ప్రారంభం నుండి ఇప్పటి వరకూ 4 లక్షల+ రైడ్లను విజయవంతంగా పూర్తి చేసింది. భారతదేశం అంతటా 3 లక్షల మంది పైగా కెప్టెన్లు క్యాబ్ల కోసం -ఆధారిత ప్లాట్ఫారమ్లోకి ప్రవేశించారు. ఆధారిత మోడల్ కెప్టెన్లు తమ సంపాదనలో 100% నిలువుకోవడానికి అనుమతిస్తుంది మరియు ప్లాట్ఫారమ్లో కెప్టెన్ రూ.10,000 సంపాదించిన తర్వాత రూ.500 నుండి ప్రారంభమయ్యే కనీస సభ్యత్వ రుసుమును మాత్రమే చెల్లించవచ్చు. ఇది ఆన్లైన్ కార్యకలాపాల సౌలభ్యం మరియు వశ్యత ను స్వీకరించే క్యాబ్ డ్రైవర్ల సంఖ్య పెరగడానికి దారితీసింది, దానితో పాటుగా వారి సంపాదన సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుంది. ప్రయాణీకుల కోసం మొత్తం సేవా ప్రాప్యతను మెరుగుపరుస్తుంది.జీరో-కమీషన్ మోడల్ను అవలంబించడంలో అగ్రగామిగా, రాపిడో దాని కెప్టెన్లకు మరింత సంపాదించడానికి మరియు వారి ఆదాయాలను పెంచుకోవడానికి వారికి సహాయక మరియు సాధికారత వాతావరణాన్ని ప్రోత్సహిస్తుంది. సరసమైన ప్రయాణ ఎంపికలను సులభతరం చేయడంతో పాటు, రాపిడో విస్తరణ హైదరాబాద్లో ఉపాధి అవకాశాలను సృష్టించడంలో గణనీయంగా సహాయపడింది, ఇది నగరం యొక్క మొత్తం ఆర్థిక వ్యవస్థకు దోహదపడిందన్నారు.వారి అంతులేని కృషి మరియు సహకారాన్ని గుర్తించడమే కాకుండా, తోటి కెప్టెన్లతో వారి విజయాలను పంచుకోవడానికి, ఒకరికొకరు మద్దతు ఇవ్వడానికి మరియు ప్రయాణీకులకు అసాధారణమైన సేవలను అందించడంలో వారి నిబద్ధతలో ఐక్యంగా ఉండటానికి ఈ కార్యక్రమం ఒక ప్రత్యేకమైన వేదికగా పనిచేసింది.

## పరీక్షల సమయంలో కంటి సంరక్షణ తప్పనిసరి : ఎల్వీ ప్రసాద్ డాక్టర్ దివ్య నటరాజన్

హైదరాబాద్, మేజర్ న్యూస్ : విద్యార్థులు పరీక్షల్ సమయంలో కంటి సంరక్షణపై దృష్టి సారించడం తప్పనిసరనిఎల్ వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ (హైదరాబాద్) కన్సల్టెంట్ ఆప్తాల్మాలజిస్ట్, చైల్డ్ సైట్ ఇనిస్టిట్యూట్ డాక్టర్ దివ్య నటరాజన్ తెలిపారు. అకడమిక్ ఇయర్ ముగుస్తున్న తరుణంలో లక్షలాది మంది విద్యార్థులు తుది పరీక్షలకు సిద్ధమవుతున్నారని పేర్కొన్నారు. అధిక అంచనాలు, ఆందోళనల నడుమ ఎక్కువ గంటలు చదువుకునే కాలం ఇదన్నారు. పరీక్షల సమయంలో అత్యంత కీలకమైన అంశం కళ్ల ఆరోగ్యం అన్నారు. దీనిపై అందరూ నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. డిజిటల్ లెర్నింగ్, స్క్రీన్ సమయం పెరుగుతుండటంతో విద్యార్థులు ఒత్తిడితో పాటు అలసట, అసౌకర్యానికి గురవుతున్నారన్నారు. కళ్లు పొడిబారడం, తలనొప్పి, దృష్టి మసకబారడం, పార్శ్వపు నొప్పి తదితర లక్షణాలు విద్యార్థులలోనూ, తల్లిదండ్రులలోనూ ఆందోళనకు కారణమవుతుందన్నారు. ఈ సమస్యలు ఒత్తిడిని మరింతగా పెంచుతుందన్నారు. దృష్టి లోపం ఉన్న విద్యార్థులు ఇంకా ఎక్కువ కాలం చదువుకోవాల్సి ఉంటుందన్నారు. కంటి ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వడానికి విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, వైద్యులు కలిసి పనిచేయడం చాలా ముఖ్యమన్నారు. కంటిపై పడే ఒత్తిడిని ఎదుర్కోవడానికి, స్టడీ అవర్స్‌లో సామర్థ్యాన్ని పెంచడానికి, విద్యార్థులు ఆరోగ్యకరమైన అధ్యయనానికి అనుసరించాల్సిన పద్ధతులు కింద కలవు. 1. సమగ్ర కంటి పరీక్షను పొందండి: అధ్యయన విరామానికి ముందు.. విద్యార్థులు నేత్ర వైద్యునిచే కంటి పరీక్ష చేయించుకోవడం మంచిది. ఇది గ్లాసెస్ ప్రిస్క్రిప్షన్‌లో మార్పులకు సహాయపడుతుంది. సుదీర్ఘ అధ్యయన సెషన్‌లలో తలెత్తే కంటి సమస్యలను గుర్తిస్తుంది. 2. 20-20-20 నియమాన్ని అనుసరి ంచండి: అధ్యయన సెషన్‌లలో క్రమం తప్ప కుండా విరామం తీసుకోవడం చాలా అవసరం. 20-20-20 నియమానికి కట్టుబడి ఉండటం తప్పనిసరి. ప్రతి 20 నిమిషాలకు 20 సెకన్ల పాటు 20 అడుగుల దూరంలో ఉన్నదాన్ని చూడటం, కంటి కండరాలను సడలించడం, దృష్టిని సమీపం నుంచి



చాలా దూరం వరకు మార్చడంలో సహాయపడుతుంది. 3. తరచుగా రెప్పవేయడం: దురద, కంటి అలసటను నివారించడానికి విద్యార్థులను తరచుగా రెప్పవేయమని ప్రోత్సహించండి. 4. సరైన భంగిమను నిర్వహించండి: సరైన భంగిమ, పఠన దూరాన్ని నిర్వహించడం మెడ, వెన్ను సమస్యలను నివారించడంలో సహాయపడుతుంది. విద్యార్థులు మెడ, వీపుపై అధిక ఒత్తిడిని నివారించడానికి వెన్నుముక నిటారుగా ఉంచి కూర్చోవాలి. 5. డిజిటల్ గాడ్జెట్ వినియోగాన్ని పరిమితం చేయండి: కొన్ని సమయాల్లో ఇది అనివార్యమైనప్పటికీ, విద్యార్థులు తమ డిజిటల్ గాడ్జెట్‌ల వినియోగాన్ని పరిమితం చేయాలి. స్క్రీన్ ఉపయోగిస్తున్నప్పుడు.. పెద్ద స్క్రీన్‌లను ఎంచుకోండి. కాంతిని తగ్గించడానికి, సౌకర్యవంతమైన వీక్షణ కోసం వెలుతురును సర్దుబాటు చేయడానికి స్క్రీన్ ప్రొటెక్టర్‌లను ఉపయోగించండి. 6. ఎయిర్ కండిషనింగ్‌కు ప్రత్యక్షంగా గురికాకుండా ఉండండి: ఎయిర్ కండిషనర్లు, కూలర్లు లేదా ఫ్యాన్‌ల ముందు కూర్చోవడం వల్ల కళ్లు పొడిబారతాయి. కంటిపై ఒత్తిడి, అసౌకర్యాన్ని తగ్గించడానికి విద్యార్థులు బాగా వెలుతురు ఉన్న, వెంటిలేషన్ గదులలో కూర్చోవాలి. 7. శారీరక శ్రమ, నిద్రకు ప్రాధాన్యత ఇవ్వండి: విద్యార్థులను ప్రతిరోజూ కనీసం ఒక గంట శారీరక శ్రమలో పాల్గొనేలా ప్రోత్సహించండి. విశ్రాంతి కోసం ఆరోగ్యకరమైన నిద్ర షెడ్యూల్ అవసరం. 8. హైడ్రేటెడ్ గా ఉండండి: మండే వేసవిలో విశ్రాంతి లేకపోవడం మైగ్రేన్‌ను తీవ్రతరం చేస్తుంది. విద్యార్థులు హైడ్రేటెడ్‌గా ఉండేలా చూసుకోండి. ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవాలి.ఒత్తిడితో కూడిన పరీక్షా సమయాల్లో విద్యార్థులకు సహాయక వాతావరణాన్ని అందిద్దాం.

## శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి ఆలయం శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న బండి రమేష్



కూకట్ పల్లి మేజర్ న్యూస్, కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ డివిజన్ బాలాజినగర్ లో శ్రీ వాసవి కన్యాకాపరమేశ్వరి అమ్మవారి దేవాలయ శంకుస్థాపన కార్యక్రమానికి కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బండి రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలా గూడెవు నాగరాజు, గొట్టిముక్కల భాస్కర్ రావు, సాదు ప్రతాప్ రెడ్డి, ఆలయ ఫౌండర్ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, ప్రెసిడెంట్ సంతోష్ కుమార్, ట్రెజరర్ చిత్త భాస్కర్, సెక్రటరీ ప్రభాకర్, సతీష్, జగదీష్, సింగంశెట్టి రాజు, సునీల్, రాజశేఖర్ పాల్గొన్నారు.

## రష్యా వరల్డ్ యూత్ ఫెస్టివల్‌కు ఎంపికైన వెన్నెల ఫౌండేషన్ చైర్మన్ కిషోర్

### అభినందించిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ప్రతి నాలుగు లేదా ఐదు ఏళ్లకు ఒకసారి రష్యాలో జరిగే వరల్డ్ యూత్ ఫెస్టివల్ - 2024కు వెన్నెల ఫౌండేషన్ చైర్మన్ కిషోర్ ఎంపిక అయ్యారు. 2020 లో జరగాల్సిన ఈ ఫెస్టివల్ కరోనా కారణంగా ఈ ఏడాది జరుగనున్నది. ఈ యూత్ ఫెస్టివల్ కు 150 దేశాల నుండి 20వేల మంది యువకులను సెలెక్ట్ చేశారు. తాను స్థాపించిన ఫౌండేషన్ ద్వారా చేసిన పలు సామాజిక సేవలను గుర్తించి తనకు ఈ అవకాశాన్ని కల్పించార నీ అన్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు తన కార్యాలయంలో కిషోర్ ను అభినందించారు. భవిష్యత్తులో తన సంస్థ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని, వాటికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపినట్లు కిషోర్ వెల్లడించారు.



స్వర్గీయ నందమూరి తారకరత్న జయంతి సందర్భంగా బాలయ్య యువసేన ఆధ్వర్యం లో కెపిహెచ్బి జె ఎన్ టి యు సర్కిల్ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆటో డ్రైవర్లకు, పాదచారులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అట్లూరి దీపక్, పవన్ మార్ని, పొట్లూరి రామకృష్ణ, ఆనంద్, పార్థు, కోటేశ్వర రావు అత్తోట మరియు నందమూరి అభిమానులు, తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతుపై తూటా

చందంపేట, మేజర్‌న్యూస్ ః రైతాంగ ఆత్మహత్యలు నివారిస్తామని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని హామీలిచ్చి కేంద్రంలోను, మధ్యప్రదేశ్‌లోను అందలమెక్కిన బీజేపీ ప్రభుత్వాలు అన్నదాతలపైనే తుపాకీ ఎక్కుపెట్టడం హేయమైన చర్య. ఒకవైపు కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ మరో వైపు రైతులను పిట్టలను కాల్చినట్టు కాల్చిపడేసిన పాలకుల కిరాతకాన్ని ఎంత ఖండించినా తక్కువే. మధ్యప్రదేశ్‌లో రైతులు తాము పండించిన పంటకు మద్దతు ధర కావాలని అడిగారు. ఎన్నికల ముందు బీజేపీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని మాత్రమే వారు కోరారు. రైతులపైకి పోలీసులను ఉసిగొల్పి ఆరుగురిని పొట్టనబెట్టుకోవడం దుర్మార్గం. సమస్యను చర్చల ద్వారా పరిష్కరించుకోవడం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏ ప్రభుత్వమైనా నిర్వర్తించాల్సిన కనీస బాధ్యత. దీనిని విస్మరించి నిరంకుశంగా అణచివేయాలని చూడడం అప్రజాస్వామికం. మధ్యప్రదేశ్‌లో మొదట ఒక జిల్లాలో ప్రారంభమైన రైతుల ఆందోళన క్రమంగా రాష్ట్రంలోని మిగతా అన్ని జిల్లాలకు విస్తరించింది. మందసోర్, పిప్లియామండీ ప్రాంతాల్లో ప్రభుత్వం తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించి రైతుల పోరాటాన్ని అణచివేయాలని చూసింది. ఈ పాపంలో శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వానికీ వాటా వుంది. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేండ్లు గడిచినా రైతాంగాన్ని ఆదుకునేందుకు ఎలాంటి చర్య తీసుకోలేదు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదు. నయా ఉదారవాద విధానాలతో ఇప్పటికే సంక్షుభితంగా మారిన వ్యవసాయరంగం మోడీ ప్రభుత్వ నిర్వాకం వల్ల మరింత తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడింది. మధ్యప్రదేశ్‌లో కాల్పులు దీనికి పరాకాష్ట. కేవలం ఒక్క మధ్యప్రదేశ్‌లోనే కాదు, బీజేపీ పాలిత రాష్ట్రాల్లోను, దాని మిత్రపక్షాలు అధికారంలో వున్న రాష్ట్రాల్లోను రైతు వ్యతిరేక విధానాలు ఉధృతంగా అమలవుతున్నాయి. మొత్తం రైతు ఆత్మహత్యల్లో 60శాతం దాకా ఈ రాష్ట్రాల్లోనే చోటు చేసుకున్నాయని అధికారిక గణాంకాలే వెల్లడిస్తున్నాయి. మొదట గుజరాత్ రైతాంగం వీధుల్లోకి వచ్చింది. నేడు మహారాష్ట్రలో రైతాంగ పోరాటాలు ఉధృతంగా సాగుతున్నాయి. ఒక రకంగా చెప్పాలంటే ఈనాడు బీజేపీ ప్రభుత్వ విధానాలపై ఈ దేశ రైతాంగం తిరుగుబాటు చేస్తోంది. మధ్యప్రదేశ్‌లో రైతాంగ పోరాటం, మహారాష్ట్రలో రైతులు వారం రోజుల పాటు నిర్వహించిన సమ్మె, రాష్ట్ర బంద్ అసాధారణమైనది. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర అనే కాదు, మిగతా రాష్ట్రాల్లోనూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై రైతాంగంలో ఆగ్రహం రగుల్కొంటోంది. చత్తీస్‌ఘడ్, హర్యానా, జార్ఖండ్‌ల్లో రైతాంగ పోరాటాలు సాగుతున్నాయి. రైతుల పోరాటానికి బాసటగా నిలవాలని సామాజిక కార్యకర్త అన్నా హజారేను రైతు సంఘాలు కోరగా ఆయన అందుకు నిరాకరించారు. ఇది ఆయన సంకుచిత ధోరణికి నిదర్శనం. ఎఐకెఎస్, ఇతర రైతు సంఘాల ఆధ్వర్యాన మహారాష్ట్ర రైతులు పట్టుదలతో పోరాడుతున్నారు. రైతులు తమ నిరసనలో భాగంగా వ్యవసాయోత్పత్తులను పట్టణాలకు సరఫరా చేయడానికి నిరాకరిస్తున్నారు. వాటిని రోడ్లపై పారబోస్తున్నారు. మహారాష్ట్రలోని ఫడ్నవీస్ ప్రభుత్వం రైతులతో చర్చించి సామరస్యంగా దీనిని పరిష్కరించుకోవడానికి బదులు ఈ ఉద్యమాన్ని అణచివేయాలని చూడడం అవివేకం. తమిళనాడులో 140ఏండ్లలోనే అతి పెద్దకరువు గత సంవత్సరం చోటు చేసుకుంది. ఈ కరువు బారిన పడి ఇప్పటివరకు 400మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విపత్కర పరిస్థితినుంచి తమిళనాడును ఆదుకునేందుకు 40వేల కోట్ల ప్యాకేజీ కావాలని తమిళనాడు రైతులు నలభై రోజులకుపైగా ఆందోళన నిర్వహించారు. రాజధాని ఢిల్లీలో దిక్కులు పిక్కటిల్లేలా నినదించారు. రైతులు ఎంత ఘోషించినా రుణమాఫీ చేసే ప్రసక్తే లేదని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ తెగేసి చెప్పారు. కరువుతో అల్లాడుతున్న తమిళనాడుకు ఇంతవరకు పైసా కూడా సాయం చేయలేదు. పైగా సుప్రీం కోర్టులో దీనిపై కేంద్రం తన వాదన వినిపిస్తూ తమిళనాడులో రైతులెవరూ ఆత్మహత్య చేసుకోలేదని చెప్పింది. ఇది తమిళప్రజలతో క్రూర పరిహాసమాడటమే. రైతులను ఉద్ధరించేందుకే తెచ్చానని ఘనంగా చెప్పుకున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన రైతులకు అక్కరకు రాలేదు. కానీ కార్పొరేట్ బహుళజాతి కంపెనీలకు దండిగా కాసులపంట పండించింది. ఫసల్ బీమా యోజన కింద 2016-17లో ప్రయివేట్ బీమా కంపెనీలు ప్రీమియం రూపంలో రైతుల నుంచి 21,500 కోట్లు దండుకున్నాయి. గత ఖరీఫ్ సీజన్‌లో రైతులు పరిహారం కింద 4,270 కోట్లు క్లెయిమ్ చేయగా, 714 కోట్లు మాత్రమే ఇచ్చాయి. దీనిని బట్టి ఈ ఫసల్ బీమా యోజన ఎవరికోసం ఉద్దేశించిందో ఇట్టే అర్థమవుతోంది. వ్యవసాయరంగంలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆహ్వానించడం, మేడ్ ఈజీ బిజినెస్ వంటి విధానాల ద్వారా మోడీ సర్కార్ ఈ రంగాన్ని మరింత సంక్షోభంలోకి నెడుతున్నది. దీనికి వ్యతిరేకంగా గ్రామీణ పేదలు, రైతులు, వ్యవసాయ కూలీలు, ఆదివాసీలు సమైక్య పోరాటాలను ఉధృతం చేయడం ఒక్కటే మార్గం.

# వివక్ష లేని సమాజం కోసం

నాంపల్లి, మేజర్‌న్యూస్ ః సమాజంపై అవగాహన ఎందరికో ఉండొచ్చు... మార్చాలనే తపన కొందరికే ఉంటుంది. అలా తపించే వారిలో ప్రొఫెసర్ లక్ష్మి ఒకరు. సమానత్వం, వివక్ష లేని మరో సమాజం కోసం నిరంతరం పోరాడుతున్నారు. విద్యార్థి దశ నుంచే హ్యూమనిస్టుగా, యాక్టివిస్టుగా స్త్రీ సమానత్వం కోసం గొంతు విప్పారు. ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీకి మొదటి మహిళా ప్రిన్సిపల్‌గా చరిత్ర సృష్టించారు. రిటైర్‌మెంట్ తర్వాత కూడా స్త్రీ సమస్యలపై తన పోరాటం ఆపలేదు. ముఖ్యంగా ఇటీవల రాష్ట్రంలో పెట్రేగుతున్న కుల దురహంకార హత్యలకు వ్యతిరేకంగా తన గొంతు విప్పుతున్న ఆమెతో మానవి సంభాషణ...

ఇటీవల మన రాష్ట్రంలో కులదురహంకార హత్యలు బాగా జరుగుతు న్నాయి. వీటికి కారణం ఏమిటి?

ఇవి గతంలో కూడా ఉన్నాయి. అయితే బయటకు వచ్చే వాటి సంఖ్య చాలా తక్కువ. ఇప్పుడు మీడియా పెరిగిపోవడం వల్ల బయటకు ఎక్కువగా వస్తున్నాయి. కులం, మతం, మూఢనమ్మకాలు, సంప్రదాయాలు, ఇలా వీటన్నింటి వల్ల తల్లిదండ్రులు, కులపెద్దలు పిల్లల ఇష్టాలను అంగీకరించడం లేదు. రోజురోజుకు సమాజంలో కుల సమస్య పెరిగిపోతుంది. అందుకే ఈ హత్యలు జరుగుతున్నాయి.

ఈ వివాహాల వల్ల అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యలు?

మొదట తల్లిదండ్రులు ఆమె ప్రేమను అంగీకరించరు. ఇంట్లో వాళ్ళ ఇష్టాన్ని కాదని పెండ్లి చేసుకుంటే ఇల్లు వదిలి వెళ్ళిపోవాలి. సమాజం కూడా అమ్మాయి నిర్ణయాన్ని స్వాగతించదు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక్కరికైనా ఉద్యోగం లేకపోతే బతకడం కష్టం. ఆర్థిక ఇబ్బందులు వస్తాయి. ఈ ప్రభావం అమ్మాయిలపైనే ఎక్కువగా ఉంటుంది.

అసలు తమ జీవిత భాగస్వామిని ఎంచుకునే అవకాశం అమ్మాయిలకు ఎంత వరకు ఉందంటారు?

ఈ పితృస్వామ్య సమాజంలో ఆడపిల్లతో పాటే ఆంక్షలు, కట్టుబాట్లు కూడా వుడతాయి. ఎలాంటి బట్టలు వేసుకోవాలి?, ఎలా మాట్లాడాలి?, ఏం తినాలి?, ఎంత తినాలి? వరకు అన్నీ ఆంక్షలే. పెండ్లి సంబంధం వస్తే 'ఈ అబ్బాయి నాకు ఇష్టం లేదు' అని అంటే 'నోరుమూసుకో ఇంకెవరికీ చెప్పకు, నీ చెల్లెళ్ళకు పెండ్లి కాదు' అంటారు. రాజ్యాంగం ప్రకారం వివాహానికి సంబంధించి సమ్మతి హక్కు అమ్మాయికి ఉంది. కానీ దాన్ని ఎవ్వరూ పట్టించుకోరు. అమ్మాయికి జీవిత భాగస్వామిని ఎంచుకునే హక్కు, భావప్రకటనా స్వేచ్ఛ కల్పించాలి.

తల్లి ఇంటి పేరు, కులం పెట్టుకోవడంలో ఎన్నో ఆటంకాలు ఉన్నాయి. దీని గురించి మీరేమంటారు?

ఏ బిడ్డకైనా తల్లి ఒక వాస్తవం, తండ్రి ఓ నమ్మకం. తొమ్మిది నెలలు మోసిన తల్లి కులం బిడ్డకు వర్తించదంటారు. ఇది సరైనది కాదు. గతంలో స్కూల్లో తండ్రిపేరే అడిగేవారు. కానీ మహిళా ఉద్యమాల ఫలితంగా తల్లిపేరు కూడా చేర్చు కోగ లిగాం. అలాగే ఓ కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం పిల్లలు తల్లిదండ్రుల కులాల్లో తమకు ఇష్టమైన ఏ కులాన్నైనా పెట్టుకోవచ్చు.

మొదటి నుంచి మానవీయ విలువలతో పెరిగారు. మీ బాల్యం ఎలా గడిచింది?

మాది మిర్యాలగూడ. అక్కడే వుట్టి, పెరిగాను. అమ్మ విరాటమ్మ, నాన్న రామచంద్రయ్య. ఇద్దరూ వ్యవసాయం చేస్తారు. అమ్మ చాలా కష్టపడేది.

మా ఇంట్లో అన్ని కులాల వారినీ సమానంగా చూసేవారు. మేము ఎనిమిది మంది సంతానం. మా అమ్మ చదువు కోలేదు. నాన్న కొద్దిగా చదువుకు న్నారు. కానీ.. సామాజిక అవగాహనతో మమ్మల్ని చదివించారు. అయితే పదో తరగతి పూర్తి కాగానే ఆడపిల్లకు పెండ్లి చేయాలి అని భావించే పల్లెటూరు మాది. నాకూ అలాగే చేయాలనుకున్నారు. అయితే నేను ఒప్పుకోలేదు. స్కూల్ టాపర్ కావడంతో అన్నయ్యలు సపోర్ట్ ఇచ్చి ఇంటర్‌లో చేర్చారు. తర్వాత ఖమ్మంలో మా అన్నయ్య ఇంట్లో ఉండి అక్కడే డిగ్రీ చేశాను. మళ్ళీ ఇంటికి వెళితే పెండ్లి చేస్తారని అటునుంచి అటే స్నేహితులతో కలిసి హైదరాబాద్ వెళ్ళి పీజీకి ఎన్‌ట్రన్స్ రాశాను. మా ఊరి నుంచి ఎంట్రన్స్ రాసిన వారిలో యూనివర్సిటీలో సీటు వచ్చింది నాకొక్కదానికే. దాంతో ఊళ్ళో అందరూ మెచ్చుకున్నారు. దాంతో అమ్మానాన్నలు గర్వపడ్డారు. నేను ధైర్యం చేసి ఇంటికి వెళ్ళి డబ్బులు తెచ్చుకుని పీజీ పొలిటికల్ సైన్స్‌లో చేరాను. అలా మా కుటుంబంలో ఉన్నత విద్యను చదవిన మొదటి ఆడపిల్లను నేనే.

టీచింగ్‌వైపుకు ఎందుకు వచ్చారు?

పీజీ పూర్తి చేసిన తర్వాత బ్యాంక్ ఉద్యోగం కూడా వచ్చింది. కానీ ఆ టేబుల్ వర్క్ చేయడానికి మనసు అంగీకరించలేదు. ఎమ్‌ఫిల్‌లో చేరాను. తర్వాత 'మహిళా నాయకత్వం' అనే అంశంపై పీహెచ్‌డీ చేశాను. ఎప్పటికైనా అవినీతి ఉండని జాబ్ చేయా లనుకున్నాను. అప్పట్లో అలాంటి జాబ్ టీచింగ్. దాంతో ఇక టీచింగ్ చేయాలని నిర్ణయించుకున్నాను. ఈ వృత్తిలోకి వచ్చిన తర్వాత యంగ్ టీచర్, బెస్ట్ టీచర్ అవార్డు తీసుకున్నాను. 2002లో ప్రొఫెసర్‌గా, తర్వాత ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్‌గా బాధ్యతలు నిర్వహించాను.

మరి యాక్టివిస్టుగా ఎలా మారారు?

విద్యార్థినిగా లేడిస్ హాస్టల్ వార్డెన్‌గా బాధ్యతలు చూసేదాన్ని. అక్కడే అనేక విద్యార్థి సంఘాలతో పరిచయాలు ఏర్పడ్డాయి. మా హాస్టల్లో పని చేసే వర్కర్లు ఉండే బస్తీలకు వెళ్ళి వాళ్ళకు అక్షరాలు నేర్పించేవాళ్ళం. యూనివర్సిటీలో ఏ అన్యాయం జరిగినా వ్యతిరేకించేవాళ్ళం. సమస్య పరిష్కారమయ్యే వరకు పోరాటం చేసేవాళ్ళం. జెండర్ సమస్యపై, సేవ్ గర్ల్ చైల్డ్ లాంటి ఎన్నో కార్యక్రమాలు చేశాం. ఉమెన్స్ స్టడీ సెంటర్ డైరెక్టర్‌గా మరెన్నో కార్యక్రమాలు చేశాం. ముఖ్యంగా అమ్మాయిలకు లీగల్, సోషల్ కౌన్సెలింగ్ ఇచ్చేవాళ్ళం.

మీదీ కులాంతర వివాహమే కదా, ఏమైనా సమస్యలు ఎదుర్కొన్నారా?

సమస్యలేమీ లేవు. మా వారి పేరు శివాజీ. ఆయన నాతో పాటు పీహెచ్‌డీలో చేశారు. దండలు కూడా మార్చుకోకుండా రిజిష్టర్ ఆఫీస్‌కు వెళ్ళి సంతకాలు పెట్టి వచ్చేశాం. పెద్దలు మాత్రం రిసెప్షన్ ఏర్పాటు చేశారు. ఆయనా లెక్చరర్‌గా చేసేవారు. అది మానేసి ప్రస్తుతం 'సర్వ' అనే సోషల్ ఆర్గనైజేషన్‌లో పని చేస్తున్నారు. గ్రామాల్లో దళితులు, చెంచుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు. మాకు ట్రిపులెట్ బేబీస్. ముగ్గురు బాబులు. ప్రస్తుతం ఇంటర్ పూర్తి చేసి పై చదువులకు సిద్ధంగా ఉన్నారు.

ఇన్ని బాధ్యతలు నిర్వర్తించారు. మీరెప్పుడైనా జెండర్ సమస్యను ఎదుర్కొన్నారా?

నేను స్ట్రాంగ్. అందుకే నా జోలికి ఎవ్వరూ రారు. అయితే యూనివర్సిటీలో జెండర్ సమస్యలు చాలా ఉన్నాయి. వీటిపై కచ్చితంగా పని చేసేవాళ్ళం. ఇప్పటికీ చేస్తున్నాం.

సరైన గైడెన్స్ ఇస్తే...

మహిళలు ఓ వ్యక్తిత్వంతో పెరగాలి. చదువుకోవాలి. స్వతంత్రంగా బతికే హక్కు ఉంది అని నమ్మాలి. నీ శరీరంపై నీకు హక్కు ఉండాలి. తనలో ఉన్న శక్తిని గుర్తించాలి. నేను ఆడపిల్లను అనే భావనను పక్కన పెట్టాలి. శారీరకంగా, మానసికంగా స్ట్రాంగ్‌గా ఉండాలి. నా కెరీర్‌లో ఎంతో మంది విద్యార్థులను చూశాను. యువతకు సరైన గైడెన్స్ ఇస్తే మంచి దారిలో వెళతారు. నా దృష్టిలో టీచర్ అంటే వుస్తకాల్లో ఉండేది నాలుగ్గోడల మధ్య చెప్పడం కాదు, సమాజం గురించి, జీవితం గురించి నేర్పాలి. ఉపాధ్యాయులు ఇలా చేయగలిగితే ప్రతి అమ్మాయి, అబ్బాయి ఆణిముత్యాల్లా తయారవుతారు.

ప్రత్యేక చట్టం కావాలి

దేశంలో సమసమాజం రావాలన్నా, కులర హిత సమాజం ఏర్పడాలన్నా, స్త్రీ-పురుషుల మధ్య అంతరాలు తొలగించాలన్నా కులాంతర వివాహాలు చేసుకునే వారికి కొన్ని అవకాశాలు కల్పించాలి. వీరికి రక్షణ కల్పించే ప్రత్యేక చట్టం కావాలి. ముందు ఆ జంటకు ఆర్థికంగా సహకరించాలి. ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి. అమ్మాయిలకు ధైర్యం చెప్పాలి. వారి పిల్లలకు అన్నింట్లో 5 శాతం రిజర్వేషన్ కల్పించాలి. అలాగే భద్రత అనేది కీలకం. కాబట్టి వీరి వివాహాలను రికార్డ్ చేయాలి. అన్నింటి కంటే ముఖ్యంమైనది ఇలాంటి వివాహాల పట్ల సమాజానికి అవగాహన కల్పించాలి.

విధాన నిర్ణయాల్లో

భాగస్వామ్యం

విధాన నిర్ణయాల్లో మహిళలకు భాగస్వామ్యం లేదు. మహిళల సమస్యలంటే సంస్కరణ దృష్టితోనే చూస్తున్నారు. మహిళలకు విధాన నిర్ణయాల్లో ప్రాధాన్యం ఇవ్వకుండా స్త్రీ సమానత్వం సాధ్యం కాదు. మన రాష్ట్రంలో మంత్రి మండలిలో ఒక్క మహిళకు అవకాశం ఇవ్వలేదు. వీసీలుగా ఒక్క మహిళను తీసుకోలేదు. ఏండ్లు గడుస్తున్నా మహిళలను ద్వితీయ శ్రేణి పౌరులుగానే చూస్తున్నారు. సమాజంలో సగభాగమైన మనకు అధికారంలో కూడా మన వాటా మనకు రావాలి.

# లక్ష్యం

నాంపల్లి, మేజర్‌న్యూస్ ః పడుకున్నవాడు లేచి తిరిగి మళ్లీ పడుకోవడమే జీవితమని కొందరంటున్నారు. 'కలకానిది విలువైనది జీవితం' అన్నాడు.. శ్రీశ్రీ. జీవితం ప్రవాహం, జీవితం నది, జీవితం స్రవంతి. ప్రవాహం నిరంతరం కదులుతుంటుంది. కదలికలేని ప్రవాహం లేదు. నది నిరంతరం చలనంతో ఉంటుంది. అయినా చలించినట్టు కనబడదు. నిరంతరం కదులుతూ కదిలినట్టు కనిపించనిదే జీవితం అంటాడు దాశరథి రంగాచార్య. నది ప్రవాహం జీవనవేగాన్ని సంకేతిస్తున్నది. నీటి పరుగు చైతన్యాన్ని సూచిస్తున్నది. జీవిత ప్రవాహం ప్రచండ వేగంతో వెళ్లిపోతూ ఉంది. అందులో ఎవరెవరి సంస్కారాన్ని బట్టి వాళ్లు తమ సుఖం కోసం కొట్లాడుకుంటున్నారు అంటాడు అసమర్థుని జీవయాత్రలో గోపీచంద్. అసలు మనం సక్రమంగా జీవించలేకపోతున్నాం... జీవితంలో అనేకనేక అవకాశాలు మన ముందు కొస్తుంటాయి. అన్నీ ముఖ్యమనిపించినా ఎదురైన ప్రతి అవకాశం అందివుచ్చుకోలేము. అందుకే జీవితానికి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానికున్న అవకాశాలను పరిశీలించుకుని ముందుకు పోవాల్సి ఉంటుంది. నీటి ప్రవాహాన్ని ఆదర్శంగా తీసుకోవాలి. ప్రవాహానికి అడ్డువస్తే నీళ్లు అక్కడే ఆగిపోవు. కొత్తదారి వెతుక్కొని కొండల్లో జలపాతాలుగా రాళ్ల మధ్య పాయలుగా, ఇసుకమేటల్లో ఏర్లుగా ప్రయాణాన్ని సాగిస్తాయి. విద్యార్థి అయితే తాను ఏ వృత్తిలో స్థిరపడదలచుకున్నాడో లక్ష్యాన్ని నిర్ణయించుకోవాలి. అందుకనుగుణమైన కోర్సునే ఎంచుకోవాలి. ఊహల్లో విహరించకుండా వ్యూహంతో చదివితే లక్ష్యం సిద్ధిస్తుంది. ఎక్కడో మారుమూల ప్రాంతంలో పేదరికంతో పోరాడుతూ... గోపాలకృష్ణ ఐఏఎస్ లక్ష్యంగా నిర్దేశించుకుని విజయం సాధించిన అనుభవం మన కండ్లముందే కనబడుతున్నది. "ఒక నదిని దాటడం నీ లక్ష్యమైతే.. అందుకు నావగాని, వంతెన గాని లేకుండా నదిని దాటడం సాధ్యం కాదు" అన్నాడు మావో. అంటే లక్ష్యం మంచిదైనా దాన్ని చేరుకోవడానికి నిర్ణయించుకునే సాధనాలపైన జయపజయాలు ఆధారపడి ఉంటాయి. ఏ లక్ష్య సాధనకైనా క్రమశిక్షణ అవసరం. వ్యక్తిగత లక్ష్యాలతో లాభనష్టాలూ కష్టసుఖాలు ఆయా వ్యక్తుల వరకే పరిమితం అవుతాయి. అదే మన సమాజానికి బాధ్యత వహించినప్పుడు సమిష్టి లక్ష్యంగా మారుతుంది. తప్పుడు లక్ష్యాల వల్ల మనమే కదా నష్టపోయేది అనుకుంటే కుదరదు. దాని ప్రభావం మొత్తం సమాజంపైనా ఉంటుంది. లక్ష్యాలు ఉన్నతమైనవైతే సాధనఎలాంటివైనా పరవాలేదా? శంకరాచార్యుడు జీవాత్మ - బ్రహ్మాత్మల ఏకత్వాన్ని తెలుసుకోవడమే లక్ష్యం అన్నాడు. ఇందుకు జ్ఞాన సంపాదన మార్గమన్నాడు. వీరు వాస్తవ జీవితంతో సంబంధం లేని లక్ష్యాన్ని ఎంచుకున్నారు.

కమ్యూనిస్టుల దృష్టిలో జీవిత లక్ష్యం మానవజాతి సుఖసంపదలతో జీవించడం. భౌతికంగానూ, సాంస్కృతికంగానూ అంతకంతకు ఉన్నత శిఖరాలకు అందుకోవడం. ప్రతి మానవుడు తోటి వారితో కలిసి మానసిక శక్తులను అభివృద్ధి చేసుకోవడానికి అంతకంటే ఎక్కువ స్వేచ్ఛ సంపాదించడం. పరాయి పాలనకు స్వస్తిపలికి స్వాతంత్ర్యం సాధించుకునేందుకు భారత ప్రజలు శత సంవత్సరాలు పోరుసల్పారు. ఈ వందేండ్ల స్వాతంత్ర్య పోరాటం మన లక్ష్యంగా ఉన్నది. లక్ష్యం మహోన్నతమైనదని అందరూ అంగీకరించారు. ఏకాభిప్రాయానికి వచ్చారు. కానీ సాధన మార్గం విషయంలో ఏకాభిప్రాయం కుదరకపోవచ్చు. అహింసను జీవిత లక్ష్యంగా పెట్టుకున్న గాంధీ మహాత్ముడే పిరికితనంతో బానిస జీవితం గడపడం కన్న దౌర్జన్యంతో శత్రువును ప్రతిఘటించడం మంచిదన్నాడు. ఉరితీయబడ్డ భగత్‌సింగ్ దేశభక్తిని పొగుడుతూనే అతడు ఎంచుకున్న మార్గం సరైనది కాదంటూ గాంధీజీ పెట్టిన తీర్మానం కాంగ్రెస్‌లో వీగిపోయింది. ఆ కాలంలో దేశం కోసం పోరాడి అమరులైన వారందరు వీరులుగా కీర్తింపబడ్డారు. స్వాతంత్ర్యం సిద్ధించింది. అప్పుడు ఏంచేయాలి అనే ప్రశ్న ముందుకు వచ్చింది. ఒక సమస్యను పరిష్కరిస్తే ఆ సమస్య పరిష్కారంలో మరొక సమస్య వుట్టుకొస్తుంది. ఒక గమ్యాన్ని చేరుకొని అక్కడే ఆగిపోవడం కాదు. ఎప్పటికప్పుడు సమస్త అవకాశాలను వినియోగించుకుంటూ నూతన లక్ష్యాలను చేరుకోవటం. విజయాల మీద విజయాలు సాధిస్తూ కొనసాగించే అనంతయాత్ర, అట్టి యాత్రలో ప్రతిలక్ష్యం ఒక మజిలీ, మరొక లక్ష్యాన్ని సాధించడానికి అదొక ప్రారంభం. నూతన లక్ష్యాలను నిర్దేశించుకునేటప్పుడు మన మార్గం, గమ్యాన్ని బట్టీ పరిస్థితులను బట్టీ కూడా ఉంటుంది. గమ్యాన్ని మరచిపోతే కోరిన లక్ష్యం కాక విరుద్ధమైన ఫలితాలు వస్తాయి. భారత రాజ్యాంగంలో సోషలిజం లక్ష్యంగా ప్రకటించారు. దాన్ని సాధించాలంటే పెట్టుబడిదారీ పద్ధతులు ఎన్నటికీ పనికిరావు. నెరవేరని లక్ష్యాలు పెట్టుకుంటే ఎవరైనా కొంత కాలానికి గందరగోళంలో పడిపోతారు. భవిష్యత్తు చీకటిగా మారుతుంది. మనిషి సంఘ జీవితాన్ని నియంత్రించటానికి రాజ్యం ఏర్పడింది. అది ఏది చెయ్యాలి, ఏది చేయకూడదో చెబుతుంది. అది ఎక్కువ మందిని బాధపెట్టే స్థితికి వస్తుంది.

# సేవాలాల్ 285 జయంతి వేడుకలు





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మల్లాపూర్ దేవనాయకుల మర్రి వద్ద ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన సంత్ సేవాలాల్ జయంతి వేడుకల్లో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. సాంప్రదాయ దుస్తువులు ధరించి సేవాలాల్ చిత్రపటం వద్ద సంప్రదాయ పూజ భోగ్ బండర్ కార్యక్రమంలో బీర్ల ఐలయ్య వీరితో పాటు యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంత్ కె.జెండగే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బంజారాల మహిళలతో కలసి సాదాసీదాగా వారితో మాట్లాడుతూ కలసిబోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ మల్లాపూర్ దేవానాయకుల మర్రి వద్ద జరిగిన సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకల్లో పాల్గొనటం చాలా సంతోషంగా ఉందన్నారు. వచ్చే వేడుకలను ఆలయంలో జరుపుకోవలన్నారు. ఆలయ నిర్మాణం కోసం విరాళంతో పాటు భూమి కేటాయింపుకు కృషి చేస్తానని తెలిపారు. సేవాలాల్ మహరాజ్ బంజారాల ఆరాధ్య దైవం అన్నారు. బంజారాలకు హిందూ ధర్మ గొప్పతనాన్ని తెలియజేశారని, గత ప్రభుత్వం బంజారాలు కోరిన సెలవును ప్రకటించలేదని, కానీ ఈ మన ప్రజల ప్రభుత్వం ఫిబ్రవరి 15ను సేవాలాల్ జయంతిని పురస్కరించుకుని అప్షనల్ సెలవు దినాన్ని ప్రకటించడం చాలా సంతోషమన్నారు. మన జిల్లాలో కూడా బంజారా భవనం తో పాటు సేవాలాల్ మందిరాన్ని నిర్మాణమ్ చేయడం కోసం ప్రభుత్వం ఆలోచిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర శ్రీశైలం, జడ్పిటిసి తోటకూరి అనురాధ, సేవాలాల్ ఆలేరు నియోజకవర్గ ఉత్సవ కమిటీ చైర్మన్ దానావత్ శంకర్ నాయక్ బంజారాలు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# టిఎన్‌జివో నల్గొండ జిల్లా అధ్యక్షుడికి సన్మానం



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నూతనంగా ఎన్నికైన టిఎన్‌జివో నల్గొండ జిల్లా అధ్యక్షుడిని తెలంగాణ మాదిగ విద్యార్థి రాష్ట్ర సమాఖ్య కార్యదర్శి, కాంగ్రెస్ యువజన నాయకులు పరంగి సురేష్ డిసిఎంఎస్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి అందాల్సిన అన్ని రకాల అంశాలపై దృష్టి సారించి, సాధించడంతో పాటు ఉద్యోగుల భద్రత, సంక్షేమం కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఆయనను కలిసిన వారిలో రాష్ట్ర నాయకులు పరంగి సురేష్‌తో పాటు జిల్లా నాయకులు ముదిగొండ్ల అశోక్ ఉన్నాడు.

# శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు





రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని సిరిపురం గ్రామంలో శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు. శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి అధ్యక్షులు ఏళ్ల నాగమణి బుచ్చిరెడ్డి గ్రామ పెద్దలు కలసి పూర్ణ కుంభముతో స్వాగతం పలికారు చండీయాగం రుద్ర హెూమం గణపతిపూజ నవగ్రహ పూజ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేముల వీరేశం మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొనటం చాలా సంతోషంగా ఉన్నదని, ఆస్వామివారికారుణకటాక్షాలు అందరి పై ఉండాలని సిరిపురం గ్రామం సుభిక్షంగా ఉండాలని, వేముల వీరేశం ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పున్న లక్ష్మీ జగన్మోహన్, ఎంపీటీసీ బడుగు రమేష్, మాజీ సర్పంచ్ రాపోలు నిర్మల నరసింహ, అప్పం రామేశ్వరం, గంగుల రాజిరెడ్డి, పూస బాలకిషన్, జినుకల ప్రభాకర్, జెల్లా వెంకటేశం, ఆలయ పూజారి బ్రహ్మశ్రీ నాగార్జున, ఆలయ అర్చకులు జెల్లా ఆంజనేయులు, పిల్లల మర్రి శ్రీనివాస్, జెల్లా వెంకటేశం, శ్రీ పార్వతీ పరమేశ్వర దేవస్థానం ఉత్సవ కమిటీ చైర్మన్ రాపోలు రమేష్, కాంగ్రెస్ నాయకులు సుక్క శ్రవణ్ కుమార్, సూదుల చంద్రారెడ్డి, కూనూరు రమేష్, పున్న రామ లక్ష్మయ్య, కూనూరు రాజయ్య, అప్పంగోయల్, పున్న అమరేందర్, ఎండి జమీరుద్దీన్, దాసిరెడ్డివెంకట రమణారెడ్డి, సిల్వరు యాదగిరి, వెంకటేశం పాల్గొన్నారు.

# విద్యాశాఖ కార్యక్రమాల అమలులో సిఆర్పీల పాత్ర కీలకమైనది

## – జిల్లా విద్యాశాఖ అధికారి బి.బిక్షపతి



మునుగోడు, మేజర్‌న్యూస్ : విద్యాశాఖ కార్యక్రమాల అమలులో సిఆర్పిల పాత్ర కీలకమైనది అని జిల్లా విద్యాశాఖ అధికారి బి.బిక్షపతి అన్నారు. గురువారం క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర డైరీని జిల్లా విద్యాశ్దాధికారి కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాశాఖ అమలు చేసే ప్రతి కార్యక్రమంలో సిఆర్‌పిల పాత్ర చాలా కీలకమని, బడిబయటి పిల్లలను బడిలో చేర్పించడం, క్షేత్రస్థాయి పాఠశాలల్లో పర్యవేక్షణ, పుస్తకాల పంపిణీ, మధ్యాహ్న భోజన అమలు, కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహణకు సహకరించడం లాంటి ఎన్నో పనులు చేస్తున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి రామ చంద్రనాయక్, సిఆర్‌పిఏ టిఎస్ రాష్ట్ర కోశాధికారి కంచర్ల మహేందర్, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మొలుగూరి కృష్ణ, చందపాక నాగరాజు, జిల్లా కోశాధికారి బోమ్మరగోని సైదులు, జిల్లా గౌరవ అధ్యక్షులు కునుకుంట్ల కొండయ్య, మాజీ అధ్యక్షులు యర్రమల్ల నాగయ్య సలహాదారులు అంబర్ల సత్యనారాయణ, పి.నర్సయ్య, వేంకట కృష్ణ, ఉపాధ్యక్షులు వేముల నాగయ్య, శ్రీనివాస్, స్వామి, గోవింద్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# యువత సమాజానికి ఆదర్శంగా ఉండాలి

## విచిత్ర హెయిర్ స్టైల్‌ను మార్పించిన ఎస్ఐ సబ్ ఇన్స్‌పెక్టర్ ముత్యాల రామ్మూర్తి



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా కొండమల్లేపల్లి చౌరస్తాలో వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా ఇద్దరు యువకులు ద్విచక్ర వాహనం పై విచిత్ర హెయిర్ స్టైల్‌తో ఉన్న ఇద్దరు వ్యక్తులను చూసిన సబ్ ఇన్స్‌పెక్టర్ ముత్యాల రామ్మూర్తి వారిని నిలుపుదల చేసి విచారణజరిపారు. అందులో ఒకరికి పక్కనున్న బార్బర్ షాప్ కి తీసుకెళ్లి సాధారణంగా ఉండేలా ఆ యువకుడిని ఒప్పించి ఎస్సై దగ్గర ఉండి ట్రిమ్మింగ్ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత సమాజానికి మార్గదర్శకంగా ఉండాలని సూచించారు. యువకులను చూసి సమాజంలో చదువుకునే పాఠశాల విద్యార్థులపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుందని అన్నారు. పాఠశాల విద్యార్థులు తమ మనసును పాడు చేసుకుని పక్కదారి పడుతున్నారని, యువత తల్లిదండ్రులైన, పిల్లల తల్లిదం డ్రులైన సమాజానికి ఉపయోగపడేలా తమ పిల్లలను గౌరవంగా పెరిగేలా చూసుకోవాలని కోరినారు. తనిఖీలు నిర్వహించిన వారిలో సిబ్బంది శేఖర్ రెడ్డి, గిరి తదితరులున్నారు.

# యాదాద్రీశుని సేవలో సీఎం సతీమణి కుటుంబ సభ్యులు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్న సీఎం సతీమణి గీతారెడ్డి కుటుంబ సభ్యులు ప్రసిద్ధ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో గురువారం సాయంత్రం తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులు శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులకు ఆలయ సంప్రదాయ స్వాగతం పలికారు అర్చకులు. గర్భాలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం కుటుంబ సభ్యులకు వేద ఆశీర్వచన అర్చకులు నిర్వహించి శ్రీ స్వామివారి ప్రసాదం ఆలయ ఈవో ఎం.రామకృష్ణారావు అందజేశారు. సీఎం రేవంత్ రెడ్డి సతీమణి గీతారెడ్డితో పాటు బిడ్డ, అల్లుడు కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు పాల్గొన్నారు.

